




‘రైతుబంధు’పై రచ్చ.. రచ్చ మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 08 ఏప్రిల్, 2024 | పేజీలు : 4

# పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ ఖాళీ

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**ప్రజాపక్షం/సూర్యాపేట/తుంగతుర్తి (అర్వపల్లి) :** పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల,సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియాలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఊడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిని 3లక్షల నుండి 5 లక్షల మెజార్టీతో గెలిపిస్తామన్నారు. నాలుగు నెలల క్రితమే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపామని, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రేపు జరగబోయే పార్లెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామన్నారు. 17 ఎంపి స్థానాలకు గాను 14 నుండి 15 స్థానాలు తప్పకుండా గెలుస్తామని, బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా రాదని, కేసీఆర్‌పై కేసులు ఎక్కడో మీద పడతాయని ఉద్దేశంతో ప్రజలను డైవర్టు చేయడానికి పొలంబాట పట్టాడన్నారు. రైతులు కరువు మూలంగా అప్పుల పాలై ఎవరూ చనిపోలేదని ఎవరైనా చనిపోతే వారిని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పంటలు ఎండిపోయిన మాట వాస్తవమేనని దానికి రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. కేసీఆర్,కేటీఆర్‌కు చెబుతున్న మీరు శవాల మీద పేలాలు వేరుకునే విధంగా వ్యవహరిస్తున్నారు ఈ పద్ధతి మంచిదికాదు బిఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకోవద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో పట్టించుకోకుండా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే 50వేల కోట్లతో మూసి ప్రాజెక్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, నల్లగొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్ని సకాలంలో పూర్తి చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అన్యాయాలపై విచారణ చేపట్టి వారిని జైలుకు పంపడం ఖాయమని, నయీం కేసుతో పాటు అన్ని కేసుల్లో దర్యాప్తు కొనసాగి స్తామన్నారు బిఆర్ఎస్ రాష్ట్రంలో కనుమరుగవుతుందన్నారు.

**కిరణ్‌కుమార్‌రెడ్డిని ఐదులక్షల మెజార్టీతో గెలిపించాలి**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో మందుల సామేలును ఏ విధంగానైతే తుంగతుర్తి ప్రజలు 50వేల పై చిలుకు మెజార్టీతో గెలిపించారో అదే విధంగా గత 15 సంవత్సరాలుగా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లో అనునిత్యం పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి అత్యంత క్రియాశీలకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కూడా అదే విధంగా ఐదులక్షల మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుంగుర్తి ప్రజలను,భువనగిరి నియోజకవర్గ కార్యకర్తుల, నాయకులు, ప్రజలను కోరారు. ఆదివారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి నియోకవర్గంలోని అర్వపల్లి మండలంలోని అడవివేముల గ్రామంలో గ్రామదేవత అయిన శ్రీ ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఐదు గ్యారెంటీల గురించి వివరించాలని, నెలరోజులు కష్టపడండి హస్తం గుర్తుపై ఓటు చేయాలని ప్రచారం చేయాలన్నారు. 30 రోజులు మీరు కష్టపడండి 48 నెలలు మేము మీకు అండగా ఉంటాము అర్ధరాత్రి అయిన అపరాత్రి అయిన మీకు ఏ ఇబ్బంది కలిగిన మీ ముంగిట ఉంటామని భరోసా ఇచ్చారు. ఐదు సంవత్సరాలుగా మీకు అండగా మేము ఉంటాము మీకు ఏ కష్టం వచ్చిన మంత్రిగా నేను వస్తాను ఎమ్మెల్యే సామేల్ వస్తారు, ఎంపిగా కిరణ్‌కుమార్‌రెడ్డి వస్తారు, మా జిల్లా నాయకులు వచ్చి ఆదుకుంటారని మీకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ లాగా దోచుకుతినే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అంటే పేదప్రజలను ఆదుకోవాలని సోనియా గాంధీ ఆనాడు ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించి పేద ప్రజలకు కడుపునింపారని గుర్తు చేశారు. నెలరోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను, నాయకులను, ప్రజలను కోరారు. మంత్రి వెంట తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# స.హ చట్టం వజ్రాయుధం కంటే పవర్‌ఫుల్

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం కంటే పవర్‌ఫుల్ అని రాష్ట్ర మాజీ సమాచార హక్కు చట్టం కమీషనర్ ముఖ్య సలహాదారు వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్యసమాజ్ మందిరంలో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. పారదర్శకమైన పాలన అందించే కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారులు జవాబుదారీతనం కోసం ఆర్టీఐ ఎంతో దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ సూత్రాలు, అవగాహనలు, సమాచార హక్కున విలువైన పౌర హక్కుగా గుర్తించి నేపథ్యంలో పార్లమెంట్ సమాచార హక్కు చట్టాన్ని 2005 నుంచి అమలు చేస్తుందన్నారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి ఈ చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తూ ఉంటారని, ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు, దస్తావేజులు, మెమోలు, ఈమెయిల్ అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు మొదలైన అంశాలు సమాచార అధికారి సెక్షన్ 8లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను అర్జీదారునికి అందచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబుదారీతనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పొందాలని అన్నారు. నిర్ణీత రుసుమును చెల్లించి ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు యారమాద కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు హేమలత, బైరు సైదులు, మిర్యాలగూడ అధ్యక్షులు ఎండి.ఖలీం, రాంచంద్రారెడ్డి, ప్రకాశ్, శేఖర్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి అమ్మకందారుల పట్టివేత




**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో నిషేధిత గంజాయిని అమ్మడానికి వచ్చిన యువకులను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అమ్మకం జరుగుతుందన్న నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని భువనగిరి క్రాస్ రోడ్డు దగ్గర పోలీసులు తనిఖీలు చేపట్టగా హైదరాబాద్ నుండి నార్కట్‌పల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న నల్లగొండ సమీపంలోని పానగల్‌కు చెందిన కొడదల జగదీష్(20), కొడదల అంజి(20), చిట్యాల మండలం వెల్మినేడుకు చెందిన రూపని నితిన్(20)లను తనిఖీ చేయగా వారి దగ్గర 150 గ్రాముల గంజాయి దొరికింది. వీరు ఇట్టి గంజాయిని హైదరాబాద్‌లో కొనుగోలు చేసి చిట్యాలలో గంజాయి సేవించే వారికి అమ్మడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. వారి దగ్గరి నుండి ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు, ఎస్ఐ సైదాబాబులు తెలిపారు.

# భువనగిరిలో గెలిచేది పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ



**ప్రజాపక్షం/ మర్రిగూడ :** పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలని పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి సదానంద రెడ్డి కోరారు. ఆదివారం మర్రిగూడ మండలంలో తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే లోకసభ ఎన్నికల్లో పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే తప్పని సరిగా మిమ్ములను మీరు గెల్చుకునేటట్లేనని అన్నారు. ప్రజలు ఆలోచించి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని అర్జాల బావి ఇందిరమ్మ కాలనీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ సప్త వార్షికోత్సవం సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ వితరణ మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిరిప్రగడ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. నిరుపేద బ్రాహ్మణులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, గాదె కిరణ్ కుమార్, పి జయప్రద రెడ్డి, ముఖ్య సలహాదారుడు రుద్రాక్ష నరసింహ, మార సైదులు, మేడి హరికృష్ణ, పసునూరి రాంబాబు, డాక్టర్ భరత్ కుమార్, సుబ్రహ్మణ్య శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సోదరుడిని కలిసిన జాల నర్సింహారెడ్డి బ్రదర్స్



**ప్రజాపక్షం/దేవరకొండ ;** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం చిత్రియాల గ్రామ శ్రీమంతులుగా పిలువబడే టిపిసిసి సభ్యులు, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, జాల తిరుపతిరెడ్డిలు ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పార్టీ బలోపేతం, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుపై చర్చించినట్లు సమాచారం.

# టాటాఏసి వాహనాన్ని ఢీకొట్టిన లారీ



**ప్రజాపక్షం/కోదాద(చిలుకూరు):** కోదాడ మిర్యాలగూడ రహదారిపై చిలుకూరు మండలంలోని కవిత కాలేజీ వద్ద టాటా ఏసి వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. టాటా ఏసీ వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

# కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇందిరా భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శులు రవీందర్ నాయక్, రమేష్, ఉదయ్, మండల అధ్యక్షులు శివ కుమార్, శ్రీను, నవీన్, దుర్గ, సుభాష్, అనిల్, హరీష్, ప్రవీణ్, సంపత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద రాజకీయాలతో ప్రజల ఐక్యత విచ్ఛిన్నం




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** దేశంలో మతోన్మాద రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్య విచ్చిన్నం సృష్టిస్తున్న బిజెపిని ప్రజలు తిరస్కరించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చౌటుప్పల్ సిపిఎం మున్సిపాలిటీ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బిజెపి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతిపరులను బిజెపిలోకి చేర్చుకొని నీతిపరులుగా ప్రకటిస్తూ దేశ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభ తగ్గిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి ప్రజలకు అబద్ధాల హామీలు ఇస్తూ మోసం చేయ దానికి కుట్ర చేస్తున్నారని తెలిపారు. ప్రజలు బిజెపి మతోన్మాద రాజకీయాలను తిరస్కరించి లౌకికవాదులకు పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అవ్వారి రామేశ్వరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ దండా హిమబిందు అరుణ్ కుమార్, పార్టీ మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, గోశిక కరుణాకర్, బొడ్డు రాజు, నెలికంటి నరసింహ, బాతరాజు దశరథ, బొమ్మ కంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూనె వెంకటస్వామిని గెలిపించాలి



**ప్రజాపక్షం/చిట్యాల :** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామిని భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ప్రజలు గెలుపించుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్ల సూర్యప్రకాష్ కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం జరిగిన బిఎల్ఎఫ్ భాగస్వామ్య రాజకీయ పక్షాల ఉమ్మడి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ వెంకటస్వామిని గెలిపించడం కోసం వామపక్ష, అభ్యుదయ, ప్రగతి శీల,సామాజిక నాయకులతో పాటు మేధావులు, ఉద్యోగులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు మద్దతు తెలపాలని కోరారు. గత 40 సంవత్సరాలుగా ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిన వెంకటస్వామి గెలుపు అవసరమన్నారు. బిఎల్ఎఫ్ సత్తాను భువనగిరిలో చాటాలని సూర్యప్రకాష్ అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మస్కుల మట్టయ్య, షేక్ నజీర్, పోతు గంటి కాశి, కోట జైపాల్‌రెడ్డి, మైనం నరేష్, బూరు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని బీబీనగర్ మండల కేంద్రం చెందిన జెడ్పిటిసి గోలి ప్రణీతా పింగళి రెడ్డి వారి సహకారంతో ముస్లిం మైనార్టీ సోదరులకు ఆదివారం ఆయన నివాస గృహంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సోదరులు ఎండి మోహిన్, ఎండి అజ్గర్ అలీ, ఎండి దస్తగిరి, ఎండి ఫరీద్ అలీ, మస్తాన్, కాజామీయా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో మహిళ మృతి



**ప్రజాపక్షం / కోదాడరూరల్ :** మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన కన్నెబోయిన కోటమ్మ (50) అనేక మహిళ వడ దెబ్బతో ఆదివారం మృతిచెందింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, అమరనేని వెంకటేశ్వరరావు కోటమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు.కాగా మృతురాలికి భర్త,కుమారుడు ఉన్నారు.కార్యక్రమంలో కాసాని పుల్లయ్య,బాలెబోయిన ఏడుకొండలు, వేలాద్రి, కన్నెబోయిన వెంకన్న, రామారావు, కిషోర్, కొండలు, మిరియాల అంజయ్య పాల్గొన్నారు.

# ప్రకాష్‌కు ఉగాది పురస్కారం

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి మిర్యాల ప్రకాష్ హైదరాబాద్‌కు చెందిన ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది పురస్కారాల కార్యక్రమాలలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారం అందుకున్న ప్రకాష్ పలువురు అభినందించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఇందిర, ఆలూరి విల్సన్, శంకర్, మాణిక్ పాషాలు ఉన్నారు.

# రూ. 4,84,500 నగదు పట్టివేత



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎన్నికల నియమావళిలో భాగంగా ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీలలో భాగంగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రాగి హనుమంతు తీసుకువెళ్తున్న రూ. 1,20,500, ఎర్రవారం కురుమయ్య రూ. 1, 12,000, బెజ్జికంటి శంకరయ్య రూ. 1,02,000ల నగదును పట్టుకున్నట్లు అదే విధంగా చందంపేట మండలం పోలేపల్లి వద్ద దామెర శ్రీనయ్య వద్ద నుండి రూ. 50వేలు, కోట్ల స్వామి వద్ద నుండి రూ. 50వేలను పట్టుకొని సీజ్ చేసినట్లు దేవరకొండ సిఐ నర్సింహులు తెలిపారు.

# నల్గొండ ఎంపి బరిలో నూనె సురేష్

**ప్రజాపక్షం/దేవరకొండ;** నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం, ఉచిత విద్య, వైద్యం లక్ష్యంగా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపిగా బరిలో ఉంటున్నానని విద్యార్థుల రాజకీయ పార్టీ నల్గొండ ఇంచార్జీ నూనె సురేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నల్గొండ ఎంపి అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సాగు తాగునీరు కై పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

## 35 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** శాలిగౌరారం మండల పరిధిలోని గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక్కటయ్యారు. గుజాలలోని ఫంక్షన్ హాల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించకున్నారు. 35 ఏళ్ల తరువాత వారు ఒకే వేదిక పై కలుసుకోవడంతో వారి ఆనందనానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని బాల్యతనపు చిలిపి చేష్టలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులైన హెడ్ మాస్టర్ మారం సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు టి యాదగిరి, పోషణాచారి, మారం విద్యాసాగర్ రెడ్డి, కె. కృష్ణారెడ్డి, కుర్రె యాదగిరి లను ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు.ఉపాధ్యాయులు తమకు విద్యాబోధన ఎంతో క్రమశిక్షణతో చేశారాని కొనియాడారు.సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అందరు కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండా రాంబాబు, వేముల వెంకన్న, గూని గంగరాములు, తాండ్రాల బిక్షమయ్య ,కస్తూరి పరశురాములు, సంకటి శంకరయ్య, రామసాని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రజాపక్షం/కోదాడ :** శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని సేవాసమితి కన్వీనర్ యోగనందరావు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని,వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ

**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ ఏరెడ్ల వెంకట్‌రెడ్డి రాజీనామాపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి స్పందిస్తూ వెంకట్‌రెడ్డి రాజీనామాను ఆమోదించలేదని యధావిధిగా పార్టీలోనే ఆయన కొనసాగుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ వారిని ఎల్లవేళలా సహకారం అందజేస్తుందని, నాయకుల మధ్యఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా చూసుకుంటామని ఆయన తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజాసేవకు అంకితం కావాలని డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఆయన గౌరవ అధ్యక్షులు బండిగారి సదానంద గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గొడిసె భూషణంగౌడ్, ఉపాధ్యక్షులుగా లింగాల మల్లేష్, కాగు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా పెరుమండ్ల దానయ్య, సహాయ కార్యదర్శిగా కుతాటి ఎల్లయ్య,కోశాధికారిగా అందెల శ్రీనివాస్ యాదవ్, గౌరవ సలహాదారులుగా బందారపు దర్శన్ గౌడ్, పన్నీరు అంజయ్య, బంగారి శంకరయ్య,కమిటీ సభ్యులుగా తోట్ల నరసింహ్మా,అందెల పరమేష్,లింగాల బిక్షపతి,పుట్ట స్వామి,దోసపాటి బాలకృష్ణ,గంగాదేవి నాగరాజు, గోడిసె శివకృష్ణ,బండిగారి శేఖర్, కొడిసెల నరసింహ్మా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికైన నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో చేస్తున్న ప్రతి పనిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ప్రజాకర్షక పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారునికి అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. గ్రామం అన్ని రంగాలలో ప్రగతి పదాలను సాగాలం ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా పనిచేసినట్లైతే ప్రజలు ఇప్పుడు మనవెం ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలూ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హరిహర హోమ్స్ బ్రోచర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** పట్టణంలోని కలెక్టరేట్ వెనుక భాగంలో గల ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హరిహర ఫేస్ టు హోమ్స్ బ్రోచర్ ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో వెంచర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డిటిసిపి లే అవుట్ తో పాటు విశాలమైన సీసీ రోడ్లు ప్రహరీ గోడ గ్రీనరీ ఏర్పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ వంటి సదుపాయాలతో వెంచర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లోనే ఈ వెంచర్ ను మార్కెట్లో ఉంచామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల్ల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, క్రెడై అధ్యక్ష కార్యదర్శులు బండారు ప్రసాద్, ఆ మంచి రామలింగం, దూదిపాల వెంకటరెడ్డి, ఉన్న పవన్, కొలను రాజేందర్ రెడ్డి, శ్రీను, రావిరాల వెంకట్, ఇంజనీర్ బొడ్డుపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్ ప్రొటెక్షన్ పార్టీని గెలిపించాలి



**ప్రజాపక్షం/చండూరు :** ప్రజా సమస్యలే ఏజెండాగా తీసుకొని ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటం చేసే పిపుల్ ప్రొటెక్షన్ పార్టీని గెలిపించుకోవాలని ఆ పార్టీ అధినేత సదానంద రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన చండూరు మండలంలో బైక్‌పై తిరుగుతూ ఓటర్లును కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదానందరెడ్డి మాట్లాడుతూ తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నది నీళ్లు, నిధులు,నియామాకాల కోసం కాని నేడు తెలంగాణను తాగుబోతుల తెలంగాణ గా మార్చారని ఆవేదనను వ్యక్తం చేశారు. మనచే,మనకోసం, మన ప్రభుత్వమునే మనం ఏర్పాటు చేసుకుంటున్నామా అని ప్రజలను ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిస్కారం కావాలన్న , అందరికి రక్షణ ,భవిష్యత్‌లో గౌరవం ఇవ్వడమే కాకుండా ప్రజలందరూ సామాజికంగా ,ఆర్థికంగా,రాజకీయంగా ఎదిగేందుకు అందరికి సమన్యాయం కోసం పిపిల్ ప్రొటెక్షన్ పార్టీ ని గెలించుకోవాలని అన్నారు.తెలంగాణలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాలలో పిపిల్ ప్రొటెక్షన్ పార్టీ పోటీ చేస్తుందని అందులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్న పార్టీ అధినేత సదానందరెడ్డి ఆదరించి,అభిమానించి గెలిపించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

## ఎంపి అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రానున్న పార్లమంట్ ఎన్నికల్లో ప్రజాసమస్యల పై నిరంతరం పోరాడే ప్రజా ఉద్యమ నాయకుడు సీపీఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, ప్రసాదం విష్ణు లు ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని బీమనపల్లీ గ్రామ శాఖ గూని మహేష్ అధ్యక్షతన సమావేశానికి వారు హాజరయ్యి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాల మతాల పేరుతో మధ్య చిచ్చు పెట్టి మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తుందనీ విమర్శించారు. రానున్న ఎన్నికలలో తిరిగి గద్దెనెక్కడం కోసం సినిమాలు చిత్రీకరించి దేశంలో గొడవలు సృష్టించి హిందూవాధం పేరు తో ప్రజల దృష్టి మళ్లించే చేస్తుందని ఎద్దేవ చేశారు.బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రతీ పార్టీ సభ్యుడు కృషి చేయాలనీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,సభ్యులు కల్కురి బిక్షపతి , మాజీ ఎంపిటిసి బూరుగు బిక్షపతి, గూని మల్లేష్, గుని బిక్షపతి, బూరుగు నరసింహ్మా,, చెరుకు చంద్రయ్య, గూని వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో టీవి యాంకర్ రవి సందడి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** ఆదివారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడవాళ్లు మీకు జోహార్లు అనే కార్యక్రమంలో టీవి యాంకర్ రవి మహిళలతో ఆటలు ఆడి, పాటలు పాడి సందడి చేశాడు. అనంతరం ప్రతిభ కనబరిచిన మహిళలకు యాంకర్ రవి బహుమతులు అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరే జనార్ధన్, బచ్చు వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి జనార్ధన్, మంచికంటి జగన్, బండారు రాములు, జిన్నం రామ్మూర్తి, ధనుంజయ, నిర్వాహక కమిటి సభ్యురాళ్ళు బండారు జయశ్రీ, గుమ్మడవెల్లి గీత, లావణ్య, కామిశెట్టి భాగ్యలక్ష్మి , దుండిగళ్ళ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి వెంకటేశం



**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రజలకు సేవలను అందించడంలో దివంగత ఎంపిటిసి సభ్యులు మర్రి వెంకటేశం ముందుండేవారని పిసిసి నాయకులు దైద రవిందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం అతని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవిందర్ మాట్లాడుతూ సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, కాంగ్రెస్ నాయకుడిగా ప్రజల మధ్యన ఉంటూ వారికి అనేక రకాలుగా సేవలను అందించి ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని వెంకటేశాన్ని కొనియాడారు. ఇలాంటి వ్యక్తులను ప్రజల జాపకాలలో మిగిలిపోతారని రవిందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య, గుండ్రాంపల్లి ఎంపిటిసి పద్మకుమార్, నాయకులు రాంచంద్రం, రేపాక స్వామి, మధు, ఐలయ్య, నర్సింహ్మా, లింగస్వామి, శంకరయ్య, నాగవ చారి, ఊషయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ అధికారిని సన్మానించిన మోకు దెబ్బ నాయకులు



**ప్రజాపక్షం/ఆలేరు :** జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులును అధికారికంగా గౌడ కులస్తుల సమస్యలు పరిష్కారం కోసం చర్చించి మోకు దెబ్బ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ గల్లపల్లి వెంకన్న, దూడల వీరస్వామి, బాలయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాద నాయకులను ఓడించండి

**ప్రజాపక్షం/ఆలేరు :** మచ్చలేని నాయకుడు సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్‌ని గెలిపించాలని అవకాశవాదులను ఓడించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ ప్రాంత ఆవరణలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ను గెలిపించాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు ప్రజల కోసం నికార్సుగా పోరాటాలు నిర్వహించిన ఉద్యమకారుడికి మధ్య పోరాటం ఉంటుందని కార్మికులు, కర్షకులు, పేదలు పోరాటాల ముద్దుబిడ్డ జహంగీర్‌ను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాసుల నరేష్, రాజేష్, నర్సింహులు, కృష్ణ, నాగరాజు, రాజు, రవి, నాగరాజు, బిక్షపతి, రాజు, నర్సింహులు, శంకర్, పోచమ్మ, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా సలీం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి.సలీంను నియమిస్తూ ఏఐసీసీ మైనార్టీ శాఖ వైస్ ఛైర్మన్ తెలంగాణ ఇన్‌చార్జి ఫర్హాన్ అజ్మీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు ఈనెల 3న జారీ చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముస్లింలను ఐక్యత పరిచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పక్షాన నిలబడే విధంగా చేసి పార్టీ బలోపేతానికి పాటుపడ్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లకు దరఖాస్తులు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** కేంద్రీయ విద్యాలయంలో 2024 25 సంవత్సరానికి గాను అడ్మీషన్లు మొదలయ్యాయి. బాలవాటిక 3 యూకేజీలో ప్రస్తుతం 32 సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు తెలిపారు. బాలవాటికలో దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు తల్లిదండ్రులు ఖచ్చితంగా పాఠశాలకు వచ్చి ఆఫ్ లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1వ తరగతిలో 32 సీట్లు ఖాళీగా ఉన్నాయని తల్లిదండ్రులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 కేంద్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం ఈ సంవత్సరం నుంచి ప్రతి సెక్షన్‌లో 32 సీట్లు మాత్రమే భర్తీ చేయడం జరుగుతుందన్నారు. కావునా ప్రస్తుతం 2వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఏ క్లాసులో కూడా సీట్లు ఖాళీగా లేవని అన్నారు. ఏప్రిల్ 15లోగా ఖాళీ సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## రూ.1.60లక్షలు పట్టివేత

**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** పట్టణంలో ఆదివారం ఉదయం 7.30గంటల సమయంలో నందిపాడు క్రాస్‌రోడ్డు వద్ద టూటౌన్ సీఐ నాగార్జున సిబ్బందితో కలిసి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి రూ.1.60లక్షల నగదును తీసుకెళ్తుండగా పట్టుబడ్డాడు. ఆధారాలు చూపనందున అట్టి నగదును స్వాదీనం చేసుకొని జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపించామన్నారు.

## మహిళా న్యాయవాది ప్రదీప్తికి సన్మానం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణానికి చెందిన ప్రముఖ మహిళా న్యాయవాది సుంకర ప్రదీప్తిని కాకతీయ కమ్మ సేవా సంఘం వారు ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రదీప్తి ఇటీవల హుజూర్‌నగర్ న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని న్యాయవాది ప్రదీప్తిక్రాంతికుమార్ దంపతులను శాలువాలతో, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రతినిధులు రావులపల్లి ప్రసాద్, నిమ్మగడ్డ సుబ్బారావు,యారవ సురేష్,అల్లు నాగభూషణం,చెరుకూరి తిరుపతమ్మ,నిమ్మగడ్డ అన్నపూర్ణ, వేమూరి నాగవేణి పాల్గొన్నారు.

## ఎంఎల్ఏకు మట్టి కుండను బహుకరించిన కుమ్మర్లు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యుగానికి నాంది తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కుమ్మర్ల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కుమ్మర్ల కుల వృత్తి పాత్రలు ఉగాది పచ్చడి మట్టి కుండ, కూజా, వాటర్ బాటిల్ ను బహుకరించారు. కుమ్మర్లకు ఉన్న ఫెడరేషన్ ను, కార్పొరేషన్‌గా మార్చాలని, కుమ్మర్ల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకుంటూ ఆదివారం కుమ్మర్ల కులసంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య మాట్లాడుతూ కుమారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. మండల కేంద్రంలో కుల సంఘానికి స్థలం కేటాయించి, భవనం నిర్మించాలని, ప్రతి గ్రామంలో కుండలు కాల్చుకోడానికి ఆధునిక ఆములు సమకూర్చాలని, అన్ని విధాలుగా కుమ్మర కులాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని,కుమ్మర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల బాలయ్య,జీవిలికపల్లి ఆంజనేయులు, నాగాయపల్లి శివరాములు, జాగిల్లపురం సత్యనారాయణ, సత్య, కరుణాకర్, దేవరుప్పుల మల్లేష్, కొలనుపాక కొండల్, ఇంద్రపాల కృష్ణ,బాల్ రాజ్, తీగుళ్ల బాలక్రిష్ణ, జీవిలికపల్లి రాజు, మహేష్, రాములు, కనకయ్య, నర్సింహులు, దశరథ, బాలయ్య, రామచంద్రయ్య ఆయా గ్రామాల కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవిమాత లక్షపారాయణ సంపూర్ణ హోమం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ భగవద్గీత మందిరంలో శ్రీవాసవి మాత సేవాసమితి అధ్యక్షుడు ఈగ దయాకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ మాత లక్ష పారాయణ సంపూర్ణ హోమంతో పాటు శ్రీ సంతోషిమాత కోటి జపం సంపూర్ణ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ, శివజగన్నాథ శర్మలు శ్రీవాసవిమాత ఉత్సవ విగ్రహంకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గణపతి పూజలతో పాటు సామూహిక లలిత వాసవిమాత పారాయణాలు నిర్వహించారు.ఈగ దయాకర్ గుప్తవిజయలక్ష్మీ దంపతుల 50 పెళ్లిరోజు సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందచేశారు. మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. బంధువులు గజమాలలతో సన్మానించారు. అనంతరం భక్తులకు యజ్ఞ ప్రసాదాన్ని అందచేశారు.

## ధాతృత్వంలో తండ్రిని మించిన తనయుడు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు అన్న అనగానే నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్న ఐదవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బాషామియా ప్రజల మన్ననలు పొందుతున్న విషయం విదితమే. ఇతడి లాగానే తన తనయుడు ఆసిఫ్ తండ్రికి మించిన తనయుడిగా సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకపోతున్నడు. రంజాన్ మాసంను పురస్కరించుకుని తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఐదవవార్డు దురాజ్‌పల్లిలోని మసీద్‌లో ముస్లిం సోదరుల సౌకర్యార్థం తన నానమ్మ షేక్ ఖాజాబీ జ్ఞాపకార్థం రూ.3లక్షల వ్యయంతో వుజుఖానా (నమాజ్‌కు ముందు ముస్లిం సోదరులు కాళ్లు చేతులను శుభ్రం చేసుకునే స్థలం)ను తన సొంత డబ్బులతో నిర్మాణం చేశారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట నియోజకవర్గ ముస్లిం మత గురువు అత్తర్‌మౌలానా, ఖలీల్‌సాబ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీద్ అభివృద్ధికి పాటుపడుతున్న భాషామియా కుటుంబానికి అల్లా అన్ని వేళలా అండగా నిలవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మసీద్‌ను మరింత అత్యాధునికంగా అభివృద్ధి చేసేందుకు అల్లా వారికి శక్తి నివ్వాలని కోరారు. కార్యక్రమంలో మతపెద్ద గయాజ్ సాబ్, కౌన్సిలర్ భాషామియా, షేక్ సైదామియా, షేక్ నాగుల్, పఠాన్‌నాగులు, పఠాన్ అజ్గర్, పఠాన్ సైది, షేక్ యూసూఫ్, షేక్ మహమూద్,షేక్ షరీఫ్, పఠాన్ ఇమాంసాబ్, షేక్ ఖమర్‌పాషా, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దురాజ్‌పల్లిలో మసీద్‌లో తన సొంత డబ్బులు రూ.3లక్షలతో వుజూఖానా నిర్మించిన ఆసిఫ్‌ను ముస్లిం సోదరులు అభినందించారు.చిన్న వయస్సులోనే అల్లా పట్ల మక్కువతో మసీద్ అభివృద్ధికి తోడ్పాటు అందించడం హర్షణీయమన్నారు. మును ముందు ఆసీఫ్ మసీద్ అభివృద్ధితో పాటు ఉన్నత స్థానంలో ఎదగాలని అల్లాను ప్రార్థించారు.

## ఇఫ్తార్ విందులతో హిందూ ముస్లింల ఐక్యత



**ప్రజాపక్షం/మునగాల :** ఇఫ్తార్ విందుల ఏర్పాటు చేయడం వలన హిందూ ముస్లింల మధ్య ఐక్యత ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రవి అన్నారు. ఆదివారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ముస్లింకు ఇఫ్తార్ విందును ఆయన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందుల వలన హిందూ ముస్లింల సోదరభావం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదినం శుభా కాంక్షలు తెలియజేశారు. ముస్లిం నాయకులు రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద సాధిక్ మౌలానా,ముస్లిం నాయకులు షేక్ ఇమామ్‌వలి, షేక్ యూసుఫ్, పాషా, షేక్ జాని,రషీద్,షేక్ షరీఫ్,షేక్ రఫీ,వలి,మధు,అల్లాభక్షు, బోనాల శ్రీధర్,షేక్ బాలాసైదా,రంజాన్,షేక్ అబ్దుల్‌కలాం పాల్గొన్నారు.

## తనిఖీలలో రూ. 2,15,000 పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎన్నికల నియమావళిలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలలో ఒక వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న రూ. 2,15,000ల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎం. రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆధారాలు లేకుండా ఎవరైన నగదును తీసుకువెళ్లిన, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా ముస్లిం మైనారిటీలకు బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముఖ్య అతిథిలుగా జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈదమ్మ తల్లి బోనాలు



**ప్రజాపక్షం/డిండి ;** డిండి మండలంలోని వావిల్‌కోల్ గ్రామ పంచాయతీ వడ్డెరగూడెంలో ఆదివారం ఈదమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. వడ్డెరుల ఆరాధ్య దైవం ఈదమ్మ తల్లి కి మహిళలు బోనాలు సమర్పించి తమ పిల్లా పాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని కోరారు. ఈ బోనాల కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఓర్సు అంజయ్య, బాతుల వెంకటయ్య, బాతుల శ్రీను, ఓర్సు వెంకటయ్య, ఓర్సు వెంకటేష్, గణేష్, తిరుపతయ్య, జగన్, వెంకటయ్య, హనుమంత్, రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రహమాన్‌కు స్కూటీ వాహనం బహూకరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ ప్రతి రోజు ఖురాన్ పఠనం చేసిన మౌలానా అతిక్కుల్ రహమాన్‌కు యువకులు స్కూటీ బహూకరించారు. రూ.1.22లక్షల విలువ చేసే స్కూటీని రంజాన్ గిఫ్ట్‌గా శబ్బీఖదర్ సందర్భంగా శనివారం రాత్రి కౌన్సిలర్ జావీద్ అందచేసి మాట్లాడారు. 30రోజుల పాటు దివ్య ఖురాన్ చదివి వినిపించినందుకు ఈ బహుమతి అందించినట్లు చెప్పారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడంలో ముస్లింలు ముందుండాలన్నారు. కార్యక్రమంలో మార్కజ్‌పాషా, ఎండి.ఇస్మాయిల్, జాని, అజహర్ సోహెల్, అసద్, ప్యాయజ్, పందు, సాదిక్, సాజిద్‌ఖాన్ నవాజ్, షఫి, ఫహీం, అకీబ్ తదితరులు పాల్గొన్నారు.